# సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం

-మొదటిపేజీ తరువాయి



[illegible]

# జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభం..

-మొదటిపేజీ తరువాయి

యువతకు ఇక్కడ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అనంతరం, బంగారు ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ మైనింగ్ వాహనాలను జెండా ఊపి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు రాకతో స్థానిక యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు

## మంగళగిరి స్టేడియం అద్భుతం

రాజధాని అమరావతిలో మంగళగిరి వేదికగా రూపుదిద్దుకున్న క్రికెట్ స్టేడియం అంతర్జాతీయ ప్రమాణాలతో ఉందని సినీనటుడు రామ్‌చరణ్ అన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) చివరిదశ మ్యాచ్‌లకు బుధవారం సాయంత్రం ఆయన హాజరై రెండో మ్యాచ్‌ను ప్రారంభించారు. అంతకుముందు భీమవరం బుల్స్-క్యాపిటల్ అమరావతి రాయల్స్ మ్యాచ్‌కు టాస్ వేశారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్ మాట్లాడుతూ.. మంగళగిరిలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) స్టేడియం అద్భుతంగా ఉందని కొనియాడారు. ఇక్కడి వసతి సౌకర్యాలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు.మంగళగిరి ప్రాంతం భవిష్యత్తులో క్రికెట్ హబ్‌గా మారాలని ఆకాంక్షించారు. రామ్‌చరణ్ రాకతో మైదానానికి అభిమానులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్, కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, శాప్ ఛైర్మన్ రవినాయుడు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాలో పారిశ్రామిక విప్లవం



[illegible]

# వైసీపీ హయాంలో నిర్వీర్యమైన క్రీడా వ్యవస్థను పునరుద్ధరించాం

[illegible]

# వచ్చే మూడేళ్లూ విద్యుత్ ఛార్జీలు పెంచం

-మొదటిపేజీ తరువాయి



[illegible]

# డీ లిమిటేషన్ వరకు వైసీపీ కాపు నేతల టైం పాస్!



[illegible]

# కొక్కిలగడ్డ మల్లేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేష్.

**మోపిదేవి, పెన్ సత్తా, జూన్ 24:** కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం, కొక్కిలగడ్డలో జడ్పీ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన అనంతరం గ్రామం లోని గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు ఆలయ పండితులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రి లోకేష్ కు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, తెనాలి శ్రావణ్ కుమార్, గల్లా మాధవి, భాష్యం ప్రవీణ్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, బోడె ప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్, జోనల్ కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.







# సమాజంలో మార్పు తెచ్చేందుకే విద్యాశాఖను ఎంచుకున్నా లోకేష్.





- అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం.
- సంస్కరణలు పూర్తయ్యాయి, ఇక బోధన పైనే టీచర్లు శ్రద్ధ వహించాలి.
- విద్యార్థులు చదవకపోతే ముఖ్యమంత్రి నాకు మైనస్ మార్కులు వేస్తారు.
- మోపిదేవి హైస్కూలు నూతన భవనాల ప్రారంభోత్సవంలో విద్యా శాఖ మంత్రి లోకేష్.

**అవనిగడ్డ, పెన్ సత్తా, జూన్ 24:** సమాజంలో మార్పు తెచ్చేందుకే నేను అత్యంత కఠిన మైన విద్యాశాఖను ఎంచుకున్నాను. దీనిని నేను ఛాలెంజ్ గా స్వీకరించాను. విద్యావ్యవస్థలో మార్పు తేవడం ఉపాధ్యాయుల సహకారం తోనే సాధ్యమవుతుంది. దేశం లోనే ఆదర్శవంతంగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్నది నా ధ్యేయం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమవుతుందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం, మోపిదేవి మండలం, కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ. 1.4 కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ కొక్కిలిగడ్డ హైస్కూలు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్కరణలన్నీ పూర్తి చేశాం, ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాల పైనే శ్రద్ధ వహించాలని సూచించారు. నేను విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాం. రాష్ట్ర వ్యాప్తంగా హార్డ్ వేర్ (ఇన్ ఫ్రా) మెరుగైంది, సాఫ్ట్ వేర్ (లెర్నింగ్ అవుట్ కమ్స్) మెరుగు పర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. కొక్కిలిగడ్డ హైస్కూలులో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ తప్ప అన్ని సౌకర్యాలు కల్పించాం. అభ్యాసన ఫలితాల మెరుగుదల పై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు. ఫార్మేటివ్, సమ్మెటివ్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపర్చాలి. వెనుకబడిన విద్యార్థుల పనితీరును మెరుగుపర్చేందుకు బ్రిడ్జి కోర్సు మెటీరియల్ ను అందజేస్తాం. వివిధ తరగతుల్లో వెనుకబడిన పిల్లలు ఏ సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో తెలుసుకొని, అటువంటి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి. నూరుశాతం ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్ల ఫలితాలతో యాడ్స్. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల చిత్రాలతో పత్రికల్లో యాడ్స్ ఇచ్చామని మంత్రి లోకేష్ చెప్పారు. గత విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తూ వస్తున్నాం. టీచర్లు ఇక పూర్తిస్థాయిలో బోధనపైనే శ్రద్ధ వహించాలి. ఉపాధ్యాయులు తమ రోజువారీ విధినిర్వహణలో ఏదైనా సమస్య తలెత్తితే మీరు ఎంఇఓ, డిఇఓలకు వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు, లీప్ యాప్ ద్వారా నేరుగా నాకు చెప్పొచ్చు. వచ్చేనెల 16,17,18 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్ -- టీచర్ మీటింగ్ సమావేశాలను నిర్వహించాలని భావిస్తున్నాం. ఉపాధ్యాయులంతా చొరవ తీసుకొని తల్లిదండ్రులను చైతన్యపర్చి లీప్ యాప్ డౌన్ లోడ్ చేయించండి. విద్యావ్యవస్థలో నేను అనుకున్నది సాధించాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సహకారం అవసరం. అందరి సమిష్టికృషితోనే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలుగుతాం. అందరం టీమ్ వర్క్ గా పనిచేసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధిద్దాం. వందరోజుల ప్రణాళికలతో మంచి ఫలితాలు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక, జిఎఫ్ఎల్ఎన్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల్లో యాడ్స్ ఇవ్వడం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ దీర్ఘకాలంలో 100 డేస్ యాక్షన్ ప్లాన్ అవసరం లేని విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. పదోతరగతిలో బాలికలు ఫెయిలైతే వారు సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది, ఈ అంశాన్ని కూడా ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలన్నారు. గత ఏడాది మెగా డిఎస్సీ ద్వారా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్ మనీష మాట్లాడుతూ... కేవలం 155 రోజుల్లో డిఎస్సీని పారదర్శకంగా పూర్తిచేసి, నాలాంటి వేలాదిమంది టీచర్ల కల నెరవేర్చారంటూ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. హిందీ టీచర్ అనిత మాట్లాడుతూ... కొక్కిలిగడ్డ హైస్కూలులో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన వర్క్ బుక్స్ ఫలితాలను మెరుగుపర్చేందుకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. మరో టీచర్ షర్మిల మాట్లాడుతూ కొక్కిలిగడ్డ స్కూలులో సౌకర్యాల మెరుగుతో ఈ ఏడాది కొత్తగా 39 మంది విద్యార్థులు చేరారని, వారంతా ప్రైవేటు కాన్వెంట్ల నుంచే వచ్చారని చెప్పారు. ఇందుకు కృషిచేసిన టీచర్లను మంత్రి లోకేష్ అభినందించారు. తమ స్కూలులో పాల్ ల్యాబ్ ఒక్కటి ఏర్పాటుచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని టీచర్ షర్మిల తెలుపగా, త్వరలోనే ఆ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. త్వరలో క్లిక్కర్ టెక్నాలజీ కూడా అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. మీరు చదవకపోతే నాకు మైనస్ మార్కులు: విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రిగారు నాకు మంచి మార్కులు వేస్తారు, మీరు సరిగా చదవకపోతే ఆయన నాకు మైనస్ మార్కులు వేస్తారు, నా భవిష్యత్తు మీపై ఆధారపడి ఉందని మంత్రి లోకేష్ చమత్కరించారు. మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ. 1.4కోట్లతో నూతనంగా నిర్మించిన జడ్ పి హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 9,10 తరగతుల విద్యార్థులతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ మీ సౌకర్యం, మీ భవిష్యత్తు కోసం దాతలు అద్భుతంగా కొత్త భవనాలను నిర్మించారు. విద్యార్థులంతా కష్టపడి చదివి పాస్ పర్సంటేజిని పెంచాలి. ఇప్పటికే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం, త్వరలోనే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్స్, బూట్లు అందజేస్తాం. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచిమార్కులతో మెరుగైన ఫలితాలు సాధించాలి. విద్యార్థుల పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు లీప్ యాప్ ను రూపొందించాం. ఆయా సబ్జెక్టులకు సంబంధించి కంటెంట్ వీడియోలను తయారుచేశాం. లీప్ యాప్ ను విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకొని, తమబిడ్డల అభ్యసన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. వెనుకబడిన సబ్జెక్టులలో వారిని ఇంటివద్ద చదివించాలి. తల్లిదండ్రుల తర్వాత అత్యంత గౌరవనీయమైన వ్యక్తులు ఉపాధ్యాయులు, నా గురువుల వల్లే ప్రస్తుతం నేను ఈ స్థాయికి చేరుకున్నాను. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు. మంత్రి లోకేష్ వెంట రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్దప్రసాద్ తదితరులు ఉన్నారు.







# జగన్ వి విద్వేష రాజకీయాలు..ప్రత్తిపాటి

- చంద్రబాబు వి పదికాలాలు ప్రజల మనసుల్లో నిలిచే అభివృద్ధి రాజకీయాలు.
- జగన్ నిరుద్యోగులతో పాటు, ఉద్యోగులను వంచించాడు.
- వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని మోసగించి, కాలం వెళ్లబుచ్చాడు.
- అభివృద్ధి, ప్రజాసంక్షేమ అమలు తీరు సహించలేకే రాష్ట్రంలో చిచ్చుకు జగన్ తహతహ.



**చిలకలూరిపేట, పెన్ సత్తా, జూన్ 24:**
నిరుద్యోగులతో పాటు, ఉద్యోగులను జగన్ నమ్మించి వంచించాడని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. సీపీఎస్ రద్దు పై ఐదేళ్లు కట్టు కథలు చెప్పి, ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టాడు. ప్రశ్నించారన్నా అక్కసుతో ఉపాధ్యాయుల పై కక్ష సాధింపులకు పాల్పడ్డాడు. వారంలో రద్దు చేస్తామని, కమిటీల ఏర్పాటని కట్టుకథల చెప్పి కాలం వెళ్ల బుచ్చాడు. ప్రజా సంక్షేమంతో పాటు ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు కూటమి ప్రభుత్వం కట్టుబడింది. ఓపీఎస్ విధానం అమలుతో వేలమంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపింది. ఆర్థిక సమస్యలున్నా, రాష్ట్రం పరిస్థితి బాగోలేకకపోయినా, ఉద్యోగుల ప్రయోజనాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా వ్యవహరించి పెద్ద మనసు చాటుకోవడం నిజంగా అబినందనీయం. ముఖ్యమంత్రి తమకు ఎంత మేలుచేశారో, ఉద్యోగుల అంతకు రెట్టింపు మేలు ప్రజలకు చేయాలని, వారి సమస్యల పరిష్కారంలో నిబద్ధత, చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరుతున్నాం. ఐదేళ్ల అరాచక పాలనలో ప్రజలతో పాటు, ఉద్యోగులను వంచించిన పచ్చి మోసగాడిగా జగన్ నిలిచాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తానని చివరకు ప్రభుత్వ ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టాడు. అధికారంలో అన్ని వర్గాల బతుకుల్ని రోడ్డుకు ఈడ్చిన, ఇప్పుడు హాయిగా ప్యాలెస్ లలో విశ్రాంతి తీసుకుంటూ, ప్రశాంత మైన రాష్ట్రంలో చిచ్చుపెట్టేందుకు ప్రణాళికలు వేస్తున్నాడు. కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి జోరు, ప్రజా సంక్షేమ తీరు సహించలేకే రాష్ట్రంలో కుట్రలకు జగన్ తహతహలాడు తున్నాడు. జగన్ పాల పొంగు వంటి తాత్కాలిక ప్రయోజనాలిచ్చే విద్వేష రాజకీయాల్ని నమ్ముకుంటే, చంద్రబాబు పదికాలాలు ప్రజల మనసుల్లో నిలిచే అభివృద్ధి, సంక్షేమ రాజకీయాలు అమలు చేస్తున్నారు. తన అసమర్థతను కప్పిపుచ్చు కోవడానికే జగన్ కుల రాజకీయాలు చేస్తున్నాడు.

గతంలో ఎన్నికల్లో లబ్ధికోసం తన పార్టీ శ్రేణులతో అత్యంత హేయంగా పవన్ కల్యాణ్ పై పని గట్టుకొని మరీ తాను చేయించిన వ్యక్తిగత రాజకీయ విమర్శలే తన పతనానికి పునాదులేశాయని ఇప్పటికీ వైసీపీ అధినేత గ్రహించకపోతే ఎలా? అభివృద్ధి, ప్రజా సమస్యల పై మాట్లాడే ధైర్యం లేని తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే జగన్ కుల, మత రాజకీయాలతో ప్రజల మధ్య గోడలు కట్టే ప్రయత్నాలు చేస్తున్నాడు. ప్రజల మనసులు గెలిచిన నాయకుల పై చేసే కువిమర్శలు, కుట్రలు తన మెడకే చుట్టుకుంటాయని నిజాన్ని తెలుసుకోకుంటే జగన్ ఎప్పటికీ ప్రజలకు చేరువ కాలేడు అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి సత్య కుమార్.

- 36 మంది లబ్ధిదారులకు 22.66 లక్షల చెక్కులు అందజేసిన మంత్రి.
- ప్రజల కష్టాల్లో అండగా నిలవడం ప్రతి ప్రజాప్రతినిధి ధర్మం -- మంత్రి.
- ధర్మవరం ప్రజల కోసం రూ.9.89 కోట్ల వైద్య సహాయం అందించాం -- మంత్రి.
- సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నాం -- మంత్రి.







**ధర్మవరం, పెన్ సత్తా, జూన్ 24:** ప్రజల కష్టాల్లో అండగా నిలవడం, అవసర సమయంలో భరోసా కల్పించడం ప్రతి ప్రజా ప్రతినిధి ధర్మమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని బుధవారం ధర్మవరం పట్టణం లోని ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 36 మంది లబ్ధిదారులకు, రూ. 22,66,169/- లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. చికిత్స కోసం, చికిత్స అనంతరం ఎవరూ డబ్బుల్లేక వెనుకబడకూడదనే ఉద్దేశంతో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే, నేటితో అందించిన చెక్కులతోపాటు ధర్మవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 950 మంది లబ్ధిదారులకు రూ. 9,89,52,135/- కోట్ల మేర ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్), ఎల్ఓసీల ద్వారా అందజేశామని మంత్రి వెల్లడించారు. ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, అవసర మైన ప్రతి సందర్భంలో సహాయం అందించేందుకు కట్టుబడి ఉందని చెప్పారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే స్పందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని, ప్రజలకు అవసర మైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు, పట్టణ మరియు మండలాల అధ్యక్షులు జింక చంద్ర, గొట్లూరు చంద్ర, ఆకులేటి భాస్కర్, రాము, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి, కోటి సుధా, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు అనిల్, కొంక నాగార్జున, అంబటి సతీశ్, భక్తవత్సలం నాయుడు, పూలకుంట్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావంతో సంతోషిమాత ఆలయ పునర్నిర్మాణం శంఖుస్థాపన.



**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 24:** దైవ చింతన, సేవా భావంతో కూడిన పవిత్ర కార్యానికి విశాఖపట్నం వేదికైంది. పెదవాల్తేరు, లాసన్స్ బే కాలనీ లోని వేంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో, సంతోషిమాత అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా ఆలయ పునర్నిర్మాణానికి విశేష విరాళాన్ని అందజేసి, దాతలుగా ముందుకు వచ్చిన కె.వి.యస్. సాయిబాబా లక్ష్మి దంపతుల సేవలను భక్తులు కొనియాడారు. అమ్మవారి పై భక్తితో, ఆలయ జీర్ణోద్ధరణకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్న ఈ దంపతుల కృషి అభినందనీయం అన్నారు. ప్రత్యేక ప్రతిష్ట పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు కె.వి.యస్. సాయిబాబా, లక్ష్మి దంపతుల పేరున ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తి పూర్వక వాతావరణంలో జరిగిన ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. త్వరలోనే ఈ ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయని కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. భక్తులందరి సహకారంతో అమ్మవారి ఆలయం అత్యంత శోభాయమానంగా రూపుదిద్దుకుంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## దక్షిణ ఎనర్జీ కంపెనీ ప్రమాదం పై సమగ్ర విచారణ చేయాలి.

**ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి డిమాండ్.**




**పరవాడ, పెన్ సత్తా, జూన్ 24:** మండలంలో జవహర్లాల్ నెహ్రూ ఫార్మా సిటీని ఆనుకొని ఇండస్ట్రియల్ పార్క్ ఫేస్ 3 లో గల దక్షిణ ఎనర్జీ కంపెనీలో మంగళవారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. అనంతరం దక్షిణ ఎనర్జీ కంపెనీ పై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండస్ట్రియల్ పార్కులో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికులతో దక్షిణ ఎనర్జీ యాజమాన్యం 24 గంటల పాటు పరిచయం పని ఒత్తిడి ఈఎస్ఐ, పిఎఫ్ లేకపోవడం హాజరు పట్టిక నిర్వహించకపోవడం భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వంటి అంశాలపై సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇట్లాంటి ప్రమాదాలు జరగకుండా భద్రత ఆడిట్ నిర్వహించాలని ఇండస్ట్రియల్ పార్కులో కార్మిక శాఖ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఏ విధమైన చట్టాలు అమలు చేయడం లేదని మండి పడ్డారు. ఇండస్ట్రియల్ పార్కులో వందలాది మంది వలస కార్మికులను తీసుకొచ్చి 24 గంటలు పనులు చేయించి ఈ ప్రమాదాలకి కారణం అవుతున్నారని అన్నారు. యాజమాన్యాలు లాభాలే పరమార్ధం ఎవరు ఇస్తున్నారు తప్ప కార్మికుల రక్షణ భద్రత సంక్షేమాన్ని గాలికి వదిలేస్తున్నారని అన్నారు. ఈ ప్రమాదం పై జిల్లా కలెక్టర్ కి సిఐటియు ఫిర్యాదు చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే అప్పలరాజు, చిన్నారావు, శేషు, రమణ, సత్తిబాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యల పై పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన లాలం రమణ

**ఎమ్మార్వో, కలెక్టర్ పై విచారణకు డిమాండ్.**




**రాంబిల్లి, పెన్ సత్తా, జూన్ 24:** రాంబిల్లి మండలం వెల్చురు పంచాయతీ వి.ఆర్. అగ్రహారం రెవిన్యూలో దశాబ్దాలుగా నివాసముంటున్న వారికి అన్యాయం జరుగుతోందని, తక్షణ న్యాయం చేయాలని కోరుతూ స్థానిక నాయకుడు లాలం రమణ, రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శిని కలిశారు. గత కొన్ని దశాబ్దాలుగా వి.ఆర్. అగ్రహారంలో నివాసముంటున్న మా భూములు తీసుకుని, ఇళ్లు కూల్చివేసి మాకు అన్యాయం చేశారు. పక్క గ్రామాల నుండి వచ్చిన వారిని నిర్వాసితులుగా చేర్చి మా గ్రామ ప్రజలను అనర్హులుగా ప్రకటించారు. దీని పై ఎమ్మార్వో, కలెక్టర్ విచారణకు ఆదేశించి మాకు తక్షణ న్యాయం జరిగేటట్టు చూడాలి అని లాలం రమణ వినతిపత్రం అందజేశారు.

జరిగిన అన్యాయం పై విచారణ చేపట్టి తక్షణం నిర్వాసితులకు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు లాలం రమణ తెలిపారు.

## ధర్మవరం సమగ్ర అభివృద్ధి పై మంత్రి సత్య కుమార్ యాదవ్ కీలక సమీక్ష.

- స్మశాన వాటిక, పట్టణ సుందరీకరణ, పార్క్ ఏర్పాటు.
- తాగునీటి సమస్యల పై అధికారులకు కీలక ఆదేశాలు.
- పట్టణాభివృద్ధికి వేగం పెంచండి అధికారులకు మంత్రి యాదవ్ ఆదేశం.
- రూ.1.5 కోట్ల నిధుల విడుదలకు అహుడ వైస్ చైర్మన్ తో మంత్రి నేరుగా చర్చ.
- పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి అహుడ అధికారులకు మంత్రి విజ్ఞప్తి.



**ధర్మవరం, పెన్ సత్తా, జూన్ 24:** ధర్మవరం పట్టణం, ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులతో పట్టణ అభివృద్ధి పనుల పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణ ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలు, పట్టణ సుందరీకరణ, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల పై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో హిందూ స్మశాన వాటిక కోసం మున్సిపల్ పరిధిలో తక్షణమే అనువైన స్థలాన్ని గుర్తించాలని మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరాలకు సరిపోయే విధంగా విశాలమైన స్థలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. అలాగే ధర్మవరం పట్టణ సుందరీకరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన రహదారులలో ఉన్న డివైడర్ల ఎత్తును పెంచి, వాటిలో ఆకర్షణీయ మైన పచ్చని మొక్కలు, చెట్లను నాటాలని, అదే విధంగా డివైడర్ల పై కళాత్మకంగా అద్భుత మైన పెయింటింగ్స్ వేయించి పట్టణానికి కొత్త అందాన్ని తీసుకురావాలని అధికారులకు సూచించారు. ధర్మవరం ఒక ఆదర్శ పట్టణంగా నిలిచేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇక ధర్మవరం చెరువు కట్ట ప్రాంత అభివృద్ధి పై కూడా మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. చెరువు కట్ట పై పెరిగిన జంగిల్, పొదలను పూర్తిగా తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రపరిచి ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా నూతన పార్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కుటుంబాలతో కలిసి ప్రజలు విశ్రాంతి తీసుకునేలా, పిల్లలు ఆడుకునేలా ఆధునిక సదుపాయాలతో పార్క్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. ధర్మవరం పట్టణంలో తాగునీటి సమస్య ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. పట్టణ ప్రజలకు నిరంతరం తాగునీరు అందించేందుకు అవసర మైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ధర్మవరం పట్టణానికి సంబంధించిన అహుడా వద్ద పెండింగ్‌లో ఉన్న రూ.1.5 కోట్ల నిధుల విడుదల అంశం పై మంత్రి స్వయంగా అహుడ వైస్ చైర్మన్ తో ఫోన్ ద్వారా మాట్లాడి, పెండింగ్ నిధులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని కోరారు. నిధులు విడుదలైన వెంటనే నీటి సరఫరా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చివరగా మంత్రి మాట్లాడుతూ, ధర్మవరం అభివృద్ధి విషయంలో రాజీ ఉండదని, పట్టణ ప్రజలకు అత్యుత్తమ మౌలిక వసతులు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రజలకు అవసర మైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని దశలవారీగా అమలు చేస్తామని, ధర్మవరాన్ని మరింత అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల బంతులతో విశాఖ ను హరిత మయం చేద్దాం.





- ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి.
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.
- దేశీయ విత్తన సంపత్తిని కాపాడుకోవాలి.
- జెవి రత్నం, వ్యవస్థాపక కార్యదర్శి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ.

**విశాఖపట్నం, పెన్ సత్తా, జూన్ 24:**
విత్తనాల బంతులతో విశాఖ ను హరిత మయం చేద్దాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం విశాఖపట్నం లోని పెద్ద వాల్తేరు కెడిపిఎం ఉన్నత పాఠశాల హెచ్ ఎం సుమతీబాయ్ అధ్యక్షతన గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నేతృత్వంలో విత్తనాల బంతులు తయారు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విత్తనాల బంతులు తయారు చేయాలి అని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విత్తనాల బంతులు తయారు చేయడం జరిగుతోందని వివరించారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నలబై ఏళ్లుగా విత్తనాల బంతులు విద్యార్థులతో, అధికారులతో తయారు చేయించడం జరుగుతుంది అన్నారు. అంతే కాక పలుమార్లు భారత నావికా దళ హెలికాప్టర్లు ద్వారా జల్లడం జరుగుతోంది అని వివరించారు.

హెచ్ ఎం సుమతీబాయ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశీయ విత్తన సంపత్తిని కాపాడుకోవాలి అని కోరారు. విత్తనాల బంతులతో సామాజిక వనాలు పెంచుదాం అని పేర్కొన్నారు. ప్రకృతి వనరుల పరిరక్షణ మానవాళి బాధ్యత అని పేర్కొన్నారు. తాను చాలా కాలంగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ తొ కలిసి విత్తనాల బంతులు తయారు చేయడం జరిగుతోంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధి ఐ కృష్ణ కుమారి, హిందీ టిచర్ సుజాత మాట్లాడారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విత్తనాల బంతులు తయారు చేయడం జరిగింది.

## 2.50 ఎకరాల పరిహారంలో తన పై ఆరోపణలు నిరాధారం కర్రి శ్రీనివాసరావు



**అచ్యుతాపురం, పెన్ సత్తా, జూన్ 24:** అచ్యుతాపురం మండలం, దోసూరు పంచాయతీ పరిధి లోని రావిపాలెం సర్వే నంబర్ 16/2బీలో ఉన్న 2.50 ఎకరాల పట్టా భూమి పరిహారం వ్యవహారంలో తన పై వస్తున్న ఆరోపణలను కర్రి శ్రీనివాసరావు ఖండించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు పత్రికా ప్రకటన ద్వారా వివరాలు తెలియజేసారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ భూమి బండారు కాంతకు చెందినదేనని గతం లోనే రెవెన్యూ అధికారులు నిర్ధారించారన్నారు. ప్రత్యర్థి వర్గానికి చెందిన భూములు సర్వే నంబర్ 16/2ఎ, 16/2సి లో ఉన్నాయని అధికారులు గుర్తించారు అని ఆయన తెలిపారు.

తనకు రావాల్సిన పరిహారాన్ని అడ్డుకునేందుకు కొందరు రెవెన్యూ అధికారులు, బార్క్ అధికారులతో కుమ్మక్కయ్యారని కర్రి శ్రీనివాసరావు ఆరోపించారు. తన పై జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమని, భూమి పరిహారం కాజేసేందుకు తాను ప్రయత్నిస్తున్నానన్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని పేర్కొన్నారు.

తన ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. భూమి పరిహారం వ్యవహారంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఆయన సోదరుడు సతీష్ కుమార్, మంత్రి ప్రమేయం ఉందంటూ జరుగుతున్న ప్రచారం కూడా అసత్యమని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు ప్రలోభాలకు లోబడి ఇరు వర్గాల మధ్య వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించిన ఆయన, ఈ వ్యవహారం పై ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తేవాలని కోరారు.

## గిరిజన యువతికి న్యాయం జరగాలి నిందితుడిని త్వరగా అరెస్ట్ చేస్తాం.

- అడిషనల్ ఎస్పీ అంకిత సురానా హామీ.
- బాధిత కుటుంబానికి అండగా గిరిజన నాయకులు.
- ఫోక్సో చట్టం అమలులో రాజీ లేదన్న పోలీస్ అధికారులు.

**హిందూపురం, పెన్ సత్తా, జూన్ 24:** పట్టణంలో గిరిజన యువతికి జరిగిన మోసం ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అదే గిరిజన వర్గానికి చెందిన ఒక యువకుడు ఆమె నమ్మకాన్ని దుర్వినియోగం చేసి యువతిని మభ్యపెట్టి మోసం చేశాడనే ఆరోపణలు ప్రస్తుతం సమాజంలో చర్చనీయాంశంగా మారాయి. బాధిత కుటుంబం సుమారు పది రోజుల క్రితమే ఫిర్యాదు చేయగా, హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడం ఒక ముందడుగు అయినప్పటికీ, నిందితుడిని ఇప్పటివరకు అదుపు లోకి తీసుకోకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఇలాంటి కేసుల్లో ఆలస్యం బాధిత కుటుంబానికి మరింత మానసిక వేదన కలిగిస్తుంది. ముఖ్యంగా యువతి తల్లిదండ్రులు అనుభవిస్తున్న ఆవేదన, అసహాయ స్థితి తీవ్రంగా కలచివేస్తోంది. న్యాయం ఆలస్యం అయితే చట్టవ్యవస్థ పై ప్రజల్లో నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన పై స్పందించిన న్యాయ పరి రక్షణ చైతన్య సంస్థ జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్ జిజేహెచ్ఎస్ఎస్ ట్రైబల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ కుమార్ నాయక్ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఆయన శ్రీ సత్యసాయి జిల్లా అడిషనల్ ఎస్పీ అంకిత సురానా ని కలిసి మెమోరాండం సమర్పించి, ఈ కేసులో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన సమస్య మాత్రమే కాకుండా, గిరిజన సమాజ గౌరవం, భద్రతకు సంబంధించిన అత్యంత కీలక అంశమని వారు స్పష్టం చేశారు.

నాయకుల మాటలను శ్రద్ధగా విన్న అడిషనల్ ఎస్పీ అంకిత సురానా ఫోక్సో చట్టం అమలులో తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని, ఈ కేసును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నామని ఆమె తెలిపారు. అలాగే నిందితుడిని త్వరలోనే అదుపులోకి తీసుకుని, చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి కారాగార శిక్ష, జరిమానా.

## జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా.



**అనకాపల్లి (కొత్తకోట), పెన్ సత్తా, జూన్ 24:** అనకాపల్లి జిల్లా కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 2016 లో నమోదైన భారీ గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. చోడవరం లోని 9 వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం.హరినారాయణ ఈ మేరకు తీర్పును వెల్లడించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. 2016 సెప్టెంబర్ 26 వ తేదీన కొత్తకోట అప్పటి సబ్-ఇన్స్పెక్టర్ డి.శేఖరం, వారి సిబ్బంది నమ్మదగిన సమాచారం మేరకు రావికమతం మండలం, దొండపూడి ఫారెస్ట్ చెక్ గేట్ వద్ద నిఘా పెట్టారు. ఆ సమయంలో కొత్తకోట వైపు నుండి వస్తున్న ఏపీ 31 టిడబ్ల్యూ 8202 నంబర్ గల మహీంద్రా బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, ఊక బస్తాల మధ్య అక్రమంగా తరలిస్తున్న 610 కిలోల గంజాయి పట్టుబడింది. పోలీసులు వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ గంట్యాడ చిట్టిబాబును అదుపు లోకి తీసుకోగా, ఈ గంజాయి రవాణా వెనుక విసంశెట్టి ముసిలి నాయుడు ఏ పోతురాజు నాయుడు, విసంశెట్టి త్రిమూర్తులు ఏ మూర్తి మరియు వాహన యజమాని అడపా సత్తిబాబుల ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ప్రాసెక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాస్యూటర్ చీపురుపల్లి సూర్యనారాయణ కోర్టులో బలమైన సాక్ష్యాధారాలను, రికార్డులను ప్రవేశపెట్టారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి నాల్గవ నిందితుడైన (ఏ 4) డ్రైవర్ గంట్యాడ చిట్టిబాబుకు ఈ క్రింది విధంగా శిక్ష ఖరారు చేశారు.

శిక్ష: ఎన్డిపిఎస్ యాక్ట్ య/ఎస్ఈసి .20(బి)(ఱఱ)(సి) ఆర్/డబ్ల్యూ 8(సి) కింద 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,

?జరిమానా 1,00,000/- జరిమానా.

?డిఫాల్ట్ శిక్ష, జరిమానా చెల్లించని యెడల మరో 2 సంవత్సరాల సాధారణ జైలు శిక్ష విధించారు. ఈ కేసు లోని మిగిలిన ముగ్గురు నిందితులు (ఏ-1, ఏ-2, ఏ-3) ప్రస్తుతం పరారీలో ఉన్నారు). ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా శ్రమించిన నాటి దర్యాప్తు అధికారి, అప్పటి కొత్తకోట ఎస్సై డి.శేఖరం, ప్రాసెక్యూషన్ ను సమర్థవంతంగా నడిపిన అదనపు పబ్లిక్ ప్రాస్యూటర్ చీపురుపల్లి సూర్యనారాయణ, ప్రస్తుత కొత్తకోట పోలీస్ సిబ్బందిని, కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు.

?మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా ఇటువంటి కఠిన చర్యలు కొనసాగుతాయని, జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే తమ లక్ష్యమని ఎస్పీ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.





- చిన్నారుల సంక్షేమ పట్ల సిబ్బంది ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదు.
- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్..
- అంగన్‌వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు, వంట సామాగ్రి కిట్లు అందజేసిన చింతమనేని.
- పెదపాడు మండల పరిషత్ కార్యాలయంలో కిట్ల పంపిణీ కార్యక్రమం.

**దెందులూరు, పెన్ సత్తా, జూన్ 24:** కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి, చిన్నారుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం పెదపాడు మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధి లోని అంగన్‌వాడీ కేంద్రాలకు కూటమి ప్రభుత్వం నూతనంగా కేటాయించిన అధునాతన ఇండక్షన్ స్టవ్‌లను, నాణ్య మైన వంట సామాగ్రి కిట్లను అంగన్‌వాడీ సిబ్బందికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకునే చిన్నారులకు ఎంతో పరిశుభ్ర మైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో వంట వండి వడ్డించాలనే ఉద్దేశంతో, గ్యాస్ ఇబ్బందులు వల్ల అంగన్వాడి చిన్నారులకు ఇబ్బందులు రాకూడదు అనే సంకల్పంతో ప్రభుత్వం ఇండక్షన్ స్టవ్ తో కూడిన ఈ నూతన వంట సామాగ్రిని సరఫరా చేసిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ అంగన్‌వాడీ కేంద్రాలను కూడా ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను అంగన్‌వాడీ సిబ్బంది సద్వినియోగం చేసుకుని, చిన్నారులకు నాణ్య మైన సేవలు అందించాలని కోరారు. తమ కేంద్రాలకు ఆధునిక వంట సామాగ్రిని అందించడంపై అంగన్‌వాడీ సిబ్బంది ఎమ్మెల్యే చింతమనేని కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.





# కన్నూరు రాజరాజేశ్వరి చెరువులో మట్టి దొంగలు.



- చోద్యం చూస్తున్న అధికారులు.

**పరవాడ: పెన్ సత్తా, జూన్ 24::** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కన్నూరు పంచాయతీ పరిధిలో ఉన్న రాజరాజేశ్వరి చెరువులో మట్టిదొంగలు చెలరేగిపోతున్నారు. మట్టిదొంగలను అడ్డుకొనే వారు లేకపోవడంతో లక్షలు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు చిల్లుపెడ్తున్నారు. చెరువులు, కొండలను కొల్లగొడ్తూ స్థానిక రెవెన్యూ అధికారులు మట్టి మాఫీయాను పెంచుతున్నారు. 'తిలా పాపం తలో పిడికెడు' అన్న చందంగా నాయకులకు మట్టివాటాలు గుట్టుగా పంచుతున్నాడు. దీంతో మట్టితిన్న పాముల్లా స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు నాయకులు మొద్దు నిద్రను నటిస్తున్నారు. దీంతో రాజరాజేశ్వరి చెరువు దోపిడికి గురవుతుంది. ఫార్మాసిటీతో పాటు వివిధ కంపెనీలు, భవన నిర్మాణ పనులకు గ్రావెల్ అవసరమవుతుంది. అయితే డిమాండ్‌కు సరిపడా గనులకు మైన్స్ శాఖ పరవాడ మండలంలో అనుమతులు ఇవ్వక పోవడంతో మట్టిదొంగలు రెచ్చిపోతున్నారు. గతంలో ఓ నిజాయితీ అధికారీ విజిలెన్స్ ఎడిగా ఉన్న కాలంలో మట్టిదొంగలు చాలావరకూ తమ వ్యాపారాలను పక్కనబెట్టి ఇతర కార్యకలాపాల వైపు మళ్లారు. అయితే ఇప్పుడు ఆయన బదిలీపై వెళ్లిపోవడంతో మట్టి దొంగలు మళ్లీ గ్రావెల్ దందాలకు తెరతీశారు. కన్నూరు పంచాయతీలోని రాజరాజేశ్వరి చెరువును కొంతమంది అక్రమార్కులు స్థానిక అధికారుల అండదండలతో అనాధికారికంగా తవ్వేస్తున్నారు. చెరువులో మట్టిని తవ్వాలంటే నీటిపారుదలశాఖ అనుమతులతో పాటు గ్రావెల్ రవాణాకు మైన్స్ శాఖ అనుమతులు తప్పని సరి. రాజరాజేశ్వరి చెరువును అనధికారికంగా, ఇష్టారాజ్యాంగా తవ్వేస్తూ మైనర్ మినరల్ గ్రావెల్‌ను తరలిస్తున్నారు. గ్రావెల్ అక్రమ తరలింపుతో మినరల్ సెస్ ప్రభుత్వం నష్టపోతుంది. ఈ మొత్తాలు గ్రావెల్ మాఫియా జేబుల్లోకి చెరిపోతుంది. సెలవు రోజుల్లోనూ, రాత్రి వేళల్లోనూ మట్టిదొంగలు రెచ్చిపోతున్నారు. అక్రమ మార్గంలో మట్టి లంకెలపాలెం, ఫార్మాసిటీ, ఇతర కంపెనీలకు తరలిపోతుంది. వీరికి అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మాకెందుకులే అనుకొని మామూళ్ల మత్తులో పడి మొద్దునిద్ర నటిస్తున్నారు. దీనిపై మైన్స్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖాధికారులు తనిఖీలు నిర్వహించి మట్టి దొంగలకు భారీ జరిమానాలు విధించడంతో పాటు అక్రమ గ్రావెల్ తరలింపుకు వినియోగిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకోవాల్సి ఉండగా ఆ దిశగా అధికారులు ఎవ్వరూ చర్యలు తీసుకోకపోవడం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. మామూళ్ల మత్తులో పడి అక్రమార్కులకు సంబంధిత అధికారుల అండదండలు అందిస్తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైనా ఇరిగేషన్, రెవెన్యూ, గనుల శాఖ అధికారులు కన్నూరు పంచాయతీలోని రాజరాజేశ్వరి చెరువు లో జరుగుతున్న మట్టి మాఫియా పై దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహణ.



**అనకాపల్లి, పెన్ సత్తా, జూన్ 24:** మండలం బవులువాడ గ్రామం లోని కొండ పై నిర్మించనున్న వరహా వెంకటాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రామ్కీ, డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ముఖ్య అతిదులుగా పాల్గొని శంకుపూజ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రామ్కీ ని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం, అభివృద్ధికి మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పూర్తి సహకారం అందిస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ నిర్మాణ పనులు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ఆయిల్ పామ్‌తో కాసుల వర్షం.

**టన్ను ధర రూ.23,852.**




**ఇంటర్నెట్, డెస్క్ పెన్ సత్తా, జూన్ 24::** ఓ వైపు ప్రకృతి, మరో వైపు దళారుల ధరలు రైతులను నట్టేట ముంచుతున్న సమయంలో తాను ఆదుకుంటానంటూ ఆయిల్‌పామ్ పంట తెరపైకి వచ్చింది. దశల వారీగా సాగుచేస్తున్న రైతులకు కాసుల వర్షం కురిపిస్తోంది. మొదట్లో తక్కువ మంది సాగు నుంచి ప్రస్తుతం వేల ఎకరాలకు పెరిగింది. గతంలో మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ రూ.18 వేల ధర ఉండగా, ప్రస్తుతం రూ.23 వేల 852 పెరి గింది. దీంతో ఆయిల్‌పామ్ రైతులు సంబురపడుతున్నారు.

రూ.3 కోట్ల మేరకు అమ్మకాలు.. నాలుగేళ్లుగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ దిగుబడులు రైతులకు పెద్ద ఎత్తున చేతికి వస్తున్నాయి. ఎలాంటి చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల ప్రభావం లేకపోవడంతో దిగుబడులు ఇబ్బడి ముబ్బడిగా వస్తున్నాయి. ఇప్పటి వరకు రూ.3కోట్ల విలువైన పంటను రైతులు విక్రయించినట్లు అధికారులు తెలుపుతున్నారు. దీనికి సంబంధించిన డబ్బులు సైతం రైతుల ఖాతాల్లో పడ్డాయి.

పంట మార్పిడి వైపు రైతుల అడుగులు.. ప్రతీ వానా కాలం, యాసంగిలో రైతులు ఒకే రకమైన పంటలను సాగు చేయడం వల్ల భూమి సారం కోల్పోవడమే కాకుడా ఎక్కువగా పంట పండటం వల్ల సరైన ధర రాక రైతు లు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇక నుంచి పంట మార్పిడిని తప్పనిసరిగా పాటించాలంటూ ప్రభుత్వం సూచనిలిస్తోంది. సంప్రదాయ పంటలకు భిన్నంగా మంచి ధర ఉండటం, కంపెనీ బాయ్ బ్యాక్, సాగులో ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో ఆయిల్‌పామ్ వైపే రైతులు మొగ్గుచూపు తున్నారు.

నెల నెలా ఆదాయం..వ్యవసాయంలో ఏ పంటకు లేని విధంగా ఆయిల్‌పామ్ పంట పెట్టుకున్న రైతులకు నెలనెలా ఆదాయం వస్తుంది. రెండు ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట పెట్టుకున్న రైతు సరైన సాగు మెలకువలు 3 సంవత్సరాల వరకు పాటిస్తే 36 నెలల తరువాత మొదటి కోత మొదలవుతుంది. అలా ప్రతీ 25 రోజుల కొకసారి గెలలు కోయవచ్చు. కోసిన ప్రతీసారి ఆ నెల టన్ను ధర ప్రకారంగా రైతు ఖాతాలో డబ్బులు జయచేయబడతాయి.

బోడ మహేందర్ అనే రైతుకు 2002లో ప్రభుత్వం మూడు ఎకరాల స్థలం ఇచ్చింది. మూడు సంవత్సరాల క్రితం ఆ స్థలంలో ఆయిల్ పామ్ పంటను మొదలు పెట్టాడు. ప్రభుత్వం సబ్సిడీతో ఒక చెట్టు రూ.20 ఇవ్వడంతో 50 చెట్లను తీసుకువచ్చాడు. అయితే ఆ స్థలంలో సుమారు ఆరు, ఏడు బోర్లు వేసినా చుక్క నీరు పడకపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాడు. మూడు సంవత్సరాలు కష్టపడటంతో ఇప్పుడు చెట్లకు కాయలు కాస్తున్నాయని మహేందర్ తెలిపారు. సంవత్సరానికి సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టానని వివరించారు. ఈ చెట్లు కాత కాస్తే 30 సంవత్సరాల వరకు పంట వస్తూనే ఉంటుందని తెలిపారు. ప్రతీనెల రూ.30వేల నుంచి రూ.40వేల వరకు లాభం వస్తుందని ఆయన తెలిపారు.

వ్యవసాయమే కానీ ఉద్యోగం చేసినట్టుంది..ఏలేటి సత్యం, రైతు,

నేను 2022 సంవత్సరంలో 6 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట నాటుకున్నా. గత యేడాది జూలై నుంచి గెలలు కోయడం మొదలు పెట్టా. ఇప్పటి వరకు దాదాపు 13 టన్నుల దిగుబడి తీసుకున్నా. ప్రతీ నెల గెలలు అమ్మడం వల్ల వచ్చే ఆదాయంతో వ్యవసాయం చేసిన ఉద్యోగం చేసినుట్లు అనిపిస్తోంది.

ఆయిల్ పామ్ పై ఆసక్తి ఉన్న కొత్త రైతులకు ప్రభుత్వం రాయితీను కల్పిస్తోంది. మెక్కల పై 90 శాతం సబ్సిడీ, డ్రిప్ పరికరాలకు ఎస్సీ, ఎస్టీలకు 90 శాతం, బీసీలకు, చిన్న సన్న కారు రైతులకు 80 శాతం సబ్సిడీని ఇస్తుంది. ఒకసారి నాటితే 25-30 ఏళ్లపాటు ఆదాయం ఇస్తుంది. ప్రతీ నెల కోత ఉంటుంది.

## సంపాదకీయం


## డిజిటల్ స్వాతంత్ర్యం



## సముద్ర గర్భంలో చైనా సర్వర్లు!

# వాయిదాలొద్దు.. దేనికైనా!





ఇంతింతై

## గొర్రె కవచం!



